శివరాత్రిలోగా పనులు పూర్తి చేయాలి

- జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత
- దుబ్బ రాజన్న ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

దుబ్బ రాజన్న ఆలయ ఆవరణలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత

సారంగాపూర్, డిసెంబర్ 13 : మరో దక్షిణ కాశీగా దుబ్బరాజన్న ఆలయం నిలుస్తున్నదని జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంతాసురేశ్ పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, మహా శివరాత్రి వచ్చేలోగా పూర్తి చేయాలని సూచించారు. శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రం పెంబట్ల శ్రీదుబ్బరాజేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న గాలిగోపుర నిర్మాణం, పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బ రాజన్న ఆలయానికి గాలిగోపురం, ఆలయం చుట్టూ ప్రకారం లేదని అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవితకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు తెలుపగానే ఆమె స్పందించి ఆలయ అభివృద్ధికి రూ. 86 లక్షలు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఆ నిధులతోనే అభివృద్ధి పనులు చేపడుతున్నారని చెప్పారు. ఇప్పుడు జగిత్యాల అభివృద్ధి కుంటు పడిందని, మళ్లీ కవితక్క రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజల పక్షాన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ ప్యాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, యూత్ అధ్యక్షుడు చిలివేరి మధన్, నాయకులు ఒడ్నాల జగన్, ఎండబెట్ల ప్రసాద్, అత్తినేని నరేశ్, తిరుపతి, సాంబారి గంగాధర్, సాతాల్ల రమేశ్, జలందర్, బీ మల్లేశ్‌యాదవ్, అలీమ్, వేణు, రవి, బండారి వెంకటేశ్, సుమన్‌నాయక్, అరవింద్ గౌడ్, రవి, శ్రీను, సీగిరి రాజిరెడ్డి, గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి విధులు నిర్వర్తిస్తున్న పెంబట్లకు చెందిన బాధినేని వంశీని దావ వసంత సన్మాంచారు. అభినందించారు. అలాగే గ్రామ శివారులోని వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దాతల సహకారంతో పునర్నిర్మాణం చేపడుతుండగా, ఆమె సందర్శించారు. స్వామివారిని దర్శించుకున్నారు. పనుల గురించి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తేలు రాజు, మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, విండో మాజీ చైర్మన్ సాగి సత్యం రావు, మాజీ సర్పంచ్ మోత్కురి ప్రసా ద్ గౌడ్, యూత్ అధ్యక్షులు సిలివేరి మధన్, జాగృతి మండలాధ్యక్షులు బైరవేని మహేశ్, నాయకులు జగన్, రమేశ్, ప్రభాకర్ రెడ్డి, రాయమల్లు, రాజన్న, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

- ఎస్పీ అశోక్ కుమార్
- పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణ

సీపీఆర్ చేస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 13 : ఆకస్మికంగా వచ్చే గుండెపోటు నుంచి కాపాడే సీపీఆర్ విధానంపై పోలీసులకు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీఆర్ విధానంపై శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కార్డియో అరెస్ట్ వల్ల మనుషులు ఆకస్మికంగా మృతిచెందుతున్నారని, కార్డియో అరెస్ట్ వచ్చిన వ్యక్తికి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉండే పోలీసులకు సీపీఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, ఐఎంఏ అధ్యక్షుడు డా. హేమంత్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సునిల్, ఐఎంఏ సెక్రటరీ డా. శ్రీనివాస్, డా. సుధీర్‌కుమార్, నరేశ్, సంతోష్‌రెడ్డి, హిమబింధు, స్రవంతి, ఇనిస్పెక్టర్లు వేణుగోపాల్, శ్రీనివాస్, రఫీక్ ఖాన్, నిరంజన్‌రెడ్డి, రాంనర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, నీలం రవి, ఆర్ ఐలు వేణు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్ -2 పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్, పాల్గొన్న సిబ్బంది

జగిత్యాల, డిసెంబర్ 13 : జిల్లాలో ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా, ఎక్కడా ఇబ్బందులు రాకుండా నిర్వహించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ ఆదేశించారు. గ్రూప్ -2 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అబ్జర్వర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వా డ్, లోకల్ రూట్ ఆఫీసర్లకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. పరీక్షా కేంద్రంలో నిర్వర్తించాల్సిన విధులపై వివరించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడారు. ప్రభుత్వం టీజీపీఎస్సీ ఆదేశాల మేరకు.. 15న ఆదివారం ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 05.30 గంటల వరకు, 16న ఉద యం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 05.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులు మినహా ఏమీ వెంట తీసుకురావద్దని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

మెట్‌పల్లి ఎస్ఐగా కిరణ్‌కుమార్

మెట్‌పల్లి, డిసెంబర్ 13: పట్టణ ఎస్ఐ వన్‌గా పబ్బా కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ గతంలో పని చేసిన చిరంజీవి నందిపేట్‌కు బదిలీపై వెళ్లారు. అలాగే మెట్‌పల్లి ఎస్ఐ టూగా పని చేస్తున్న రాజును మల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీచేస్తూ ఎస్పీ ఉత్వర్వులు జారీ చేశారు.

భూనిర్వాసితులు సరైన వివరాలు ఇవ్వాలి

కథలాపూర్, డిసెంబర్ 13 : మండలంలోని అంబారిపేట గ్రామం పరిధిలో సూరమ్మ ప్రాజెక్టు కాల్వ పనుల భూ నిర్వాసితులు సరైన వివరాలు అధికారులకు ఇవ్వాలని ఆర్డీవో జీవాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలం లోని అంబారిపేటలో భూసేకరణపై గ్రామ సభ నిర్వహించారు. గ్రామానికి చెందిన 73 ఎకరాలు కాలువ పనుల్లో కోల్పోతారని అధికారులు వివరించారు. సర్వే నంబర్లు తప్పుగా ఉంటే సవరణ చేయించుకోవాలని రైతులకు సూచించారు. తహసీల్దార్ వినోద్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నాగేశ్, మురళి పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ధర్మపురి, డిసెంబర్13 : ధర్మపురి కేజీబీవీ విద్యార్థులకు శుక్రవారం ధర్మపురి, బుగ్గారం ఎంఈవోలు సీతాలక్ష్మి, వెంకటేశ్వర్లు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ హీటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. ఇక్కడ కేజీబీవీ ప్రిన్సిపల్ అరుణ ఉన్నారు.

కస్తూర్బాలో..

కొడిమ్యాల, డిసెంబర్ 13 : మండలంలోని సంద్రాలపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం ప్రభుత్వం నుంచి మంజూరైన బ్లాంకెట్లను విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఫైనాన్స్ అకౌంటింగ్ అధికారి రమేశ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సరుకులను డార్మెంటరీ హాల్‌ను, వంట గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి లావణ్య, తదితరులు ఉన్నారు.

కల్యాలక్ష్మి చెక్కు పంపిణీ

జగిత్యాల రూరల్, డిసెంబర్ 13 : మండలంలోని చలిగల్‌కు చెందిన చెట్లపల్లి నాగరాజుకు కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన రూ. 1,00,116 విలువైన చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్వాటర్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిపెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

మెట్‌పల్లి, డిసెంబర్ 13 : ఇంటితో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతోనే వ్యాధులు ధరిచేరవని మున్సిపల్ కమిషనర్ మోహన్ సూచించారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌చార్జి ఇన్స్పెక్టర్ రత్నాకర్, విష్ణు, ముజీబ్ ఉన్నారు.

డీఎస్పీ రాములుకు ట్రస్మా సభ్యుల సన్మానం

మెట్‌పల్లి,డిసెంబర్13: మెట్‌పల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల నుంచి తప్పిపోయిన విద్యార్థిని ఆచూకిని త్వరగా కనుగొని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించడంలో విశేషంగా కృషి చేసిన స్థానిక డీఎస్పీ రాములు, సీఐ నిరంజన్‌రెడ్డి, పోలీస్ సిబ్బందిని శుక్రవారం సాయంత్రం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు, సభ్యులు దొంతుల రాజ్‌కుమార్, రామారావు, ప్రదీప్‌గౌడ్, ఆనంద్‌రెడ్డి, మహర్షి, ప్రసాద్, గంగారెడ్డి, ముత్తయ్య రెడ్డి, వేణుగోపాల్, ఎస్ఐ రాజు, జ్ఞానోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

హామీ నెరవేర్చాలి

జగిత్యాల, డిసెంబర్ 13 : సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చి వారిని క్రమబద్ధీకరణ చేయాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో తహసీల్ చౌరస్తాలో నాలుకు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షలో పని చేస్తున్న సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండగలా మార్చే దిశగా కృషి

- శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి
- ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 13 : వ్యవసాయాన్ని పండుగలా మార్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ పొలాసలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్‌లో ముఖ్య అతిథిగా అడ్లూరి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ యూనివర్సిటీలో విత్తన ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని ఉత్తర తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పండిస్తున్న పలు పంటల విత్తనాలు, చెరుకు, మక్క, సోయా లాంటి పంట దిగుబడులను ప్రభుత్వ విప్‌కు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి సైంటిస్ట్‌లు, విద్యార్థులు వివరించారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పోలాసకు ఒక స్థానం ఉందని, డైమండ్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డా. పీ రఘురామిరెడ్డి, సహపరిశోధన సంచాలకులు డా శ్రీనివాస్, పాలిటెక్నిక్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్స్ ఉద్యోగస్తులు, రైతులు, నాయకులు, మాజీ సర్పంచులు, జగిత్యాల జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్, జీవన్‌రెడ్డి, సంజయ్

పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

జగిత్యాల, డిసెంబర్ 13 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నిర్వహించేదుకు ప్రతి పంచాయతీకి ఒక ప్రభుత్వ ఉద్యోగిని, మున్సిపాలిటీలో ప్రతి వార్డుకు ఒకరు చొప్పున మొత్తం జిల్లాలో 514 మందిని ఇందిరమ్మ సర్వేయర్లను నియమించినట్లు తెలిపారు. పరిశీలనకు మండల ప్రత్యేకాధికారులను, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను నియమించామన్నారు. జిల్లాలోని అర్జిదారులందరూ సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలన్నారు. డిసెంబర్ 31 వరకు సర్వే కొనసాగుతుందని వివరించారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ..

కోరుట్ల రూరల్, డిసెంబర్ 13 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ లబ్దిదారుల సర్వేను శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మండలంలోని మాదాపూర్, సర్పరాజ్‌పూర్ గ్రామాల్లో ఎంపీడీవో వొడెల రామకృష్ణ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి, కార్యదర్శులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీల్ చైర్ అందజేత

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 : మండలంలోని ఎర్రాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాజు వెన్నుముక బాధితుడు మంచానికే పరిమిత మయ్యాడు. శుక్రవారం ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్ర పావని-రవి ఆధ్వర్యంలో సభ్యులు వీలు చైర్‌ను అందజేశారు. నిరుపేద కుటుంబాలకు చేయూత నందిస్తున్న ఆదరణ సేవా సమితి సభ్యులను పలువురు అభినందందించారు. ఈ కార్యక్రమంలో ఆదరణ సేవా సమితి కోశాధికారి రవి, సభ్యులు అశోక్ తదితరులు ఉన్నారు.

పాఠశాల తనిఖీ

కొడిమ్యాల, డిసెంబర్ 13 : మండలంలోని చెప్యాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో ఇనుగొండ స్వరూప శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వంట గదిని పరిశీలించారు. సరుకులను పరిశీలించారు. పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు వేంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి స్వామి తదితరులున్నారు.

జిల్లా స్థాయి పోటీలకు 84 మంది ఎంపిక

పెగడపల్లి, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో జిల్లా స్థాయి పోటీలకు 84 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ రమేశ్ శుక్రవారం తెలిపారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డీతో పాటు కరాటే పోటీలకు గాను మండలానికి చెందిన వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All
PLOT FOR SALE

★ Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

జిల్లాలో ముగ్గురు ఎస్ఐల బదిలీ

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 13 : జిల్లాలో ముగ్గురు ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం ఉత్వర్వులు జారీ చేశారు. మల్లాపూర్ ఎస్ఐ పబ్బ కిరణ్ కుమార్‌ను మెట్‌పెల్లి ఎస్సై-1గా, సీసీఎస్ అటాచ్డ్ ఎస్ఐ కే రాజును మల్లాపూర్ ఎస్ఐగా, వీఆర్‌లో ఉన్న జీ మహేశ్‌ను డీసీఆర్‌బీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మెట్‌పెల్లి ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న చిరంజీవి నిజామాబాద్ కమిషనరేట్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో మల్లాపూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్‌కు పోస్టింగ్ ఇచ్చారు.

ప్రత్యేక పంచాయతీ కోసం అభికారుల సర్వే

కథలాపూర్, డిసెంబర్ 13 : కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామానికి అనుబంధంగా ఉన్న గిరిజన తండాను ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేసే విషయంలో అధికారులు శుక్రవారం సర్వే చేశారు. గిరిజన తండా పరిధిలో భూమి ఎంత ఉందని సర్వే నెంబర్ల వారీగా వివరాలు సేకరించారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివరాలు సేకరించామని సర్వేయర్ రమేశ్, పంచాయతీ కార్యదర్శి అశోక్ పేర్కొన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

కోరుట్ల, డిసెంబర్ 13: ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు తిరుపతి నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ శివారులోని పూలే అంబెద్కర్ నగర్‌లో గతంలో పూరిగుడిసెలు నిర్మించుకున్న పేదలకు ప్రాధాన్య కల్పించి ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కొండన్న, శంకర్, రమేశ్, పోషన్న, తదితరులున్నారు.

పెగడపల్లి, డిసెంబర్ 13 : మండలంలోని కీచులాటపల్లి, రాజరాంపల్లి, ఎల్లాపూర్, ఏడుమోటలపల్లి, రాంబద్రునిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులు శుక్రవారం సర్వే నిర్వహించారు. ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు వెళ్లి పూర్తి వివరాలతో సర్వే చేపడుతున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి వివరించారు.

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

రాయికల్, డిసెంబర్ 13 : మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన ఇప్ప రాజలింగం (63) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సుధీర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్ప రాజలింగంకు అదే గ్రామానికి చెందిన లింగంకు తొవ్వ విషయంలో వివాదం ఉందని, తొవ్వ వివాదం పరిష్కారం కావడంలేదనే మనస్థాపంతో రాజలింగం శుక్రవారం తన భూమి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడి భార్య కనుకవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉరేసుకొని యువతి..

మండలంలోని ధర్మాజిపేటకు చెందిన భూక్యా మల్లేశ్వరి (20) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. వివరాల ప్రకారం.. ధర్మాజిపేటకు చెందిన మల్లీశ్వరికి ఇటీవల వివాహం నిశ్చయమైందని, వివాహం ఇష్టం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది.. ఇంట్లో ఎవరూలేని స మయంలో శుక్రవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతు రాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కథలాపూర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కథలాపూర్, డిసెంబర్ 13 : కథలాపూర్‌లో బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. లగచర్ల రైతుకు బేడీలు వేయడం దారుణమన్నారు. రైతులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, నాయకుడు వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, మల్యాల మారుతి, కథలాపూర్ మహేశ్, కాసోజి ప్రతాప్, శాంతారాం, ప్రమోద్, రాజం, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనలో విద్యార్థులు భాగస్వాములవ్వాలి

కొడిమ్యాల, డిసెంబర్ 13 : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరుగుతున్న పోరాటంలో విద్యార్థులు భాగస్వాములవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీను (జగన్) అన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదిగ విద్యార్థులతో సమావేశం నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు, ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ ఉద్యోగాల భర్తీకి ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు నరేశ్, నాయకులు కొత్తూరి స్వామి, కోలాపూరం రమేశ్, బెక్కం శ్రీనివాస్, వరుణ్‌కుమార్, వంశీ, రఘుపతి తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

కోరుట్ల, డిసెంబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ఏబీసీడీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ తీశారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి రుద్రారపు రాంచందర్, జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, వినోద్ తదితరులున్నారు.

ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

రాయికల్, డిసెంబరు 13 : తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 17న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చేయనున్న ధర్మాగ్రహ దీక్ష పోస్టర్‌ను తపస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆవిష్కరించారు. నాలుగు డీఏల మంజూరు, పీఆర్సీ ప్రకటన, పెండింగ్ బిల్లుల విడుదల తదితర సమస్యల పరిష్కారానికి దీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చెరుకు మహేశ్వర శర్మ, నాయకులు వేముల మధు, తపస్ మండల శాఖ అధ్యక్షుడు కొండూరి రజనీకాంత్, ప్రధాన కార్యదరి రాచర్ల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ఎండీ నజీం, నాయకులు బేతి మోహన్ రెడ్డి, రమేశ్ ప్రశాంత్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

మెడికవర్ ఫ్యామిలీ కార్డు విడుదల

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 13 : మెడికవర్ ఆసుపత్రి కార్డును కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం తన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ కార్డుతో ఆర్థికపరమైన ఇబ్బందులు తప్పుతాయన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ ఫ్యామిలీ కార్డు పొందడం ద్వారా డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు 25 శాతం, రక్త పరీక్షలపై 15 శాతం, డే కేర్, క్యాష్ అడ్మిషన్‌పై 10 శాతం రాయితీ పొందవచ్చన్నారు. అదేవిధంగా హెల్త్ కేర్ సేవలపై 30 శాతం, మందులపై 20శాతం, హెల